# AIIMS  Bibinagr Flags Job Rackets In Its Name.

వార్త

26 Aug 2025 - Page 9

## ఉద్యోగుల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి

బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ అక్రమాలకు పాల్పడే దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిఎన్ పీ. వర్గీస్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది ఆస్పత్రి అధికారుల పేర్లు దుర్వినియోగ పరిచే విధంగా పాల్పడుతున్న విషయం ఎయిమ్స్ సంస్థ అధికారుల దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రజలను అప్రమత్తం, జాగ్రత్త పరిచే విధంగా పలుమార్లు పలు ప్రకటనలు, నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో అన్ని నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్టు పద్ధతి నియామకాలు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగ నియామకాలపై ఎయిమ్స్ వెబ్ సైట్ లో, వార్తాపత్రికల ద్వారా తెలపడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవనీతి అయిన దేశానికి విఘాతం అని అన్నారు. అవినీతికి పాల్పడే వారిపట్ల, అవినీతిని ప్రోత్సహించే వారి పట్ల



బాధ్యతాయుత పౌరులుగా జాగ్రత్తగా ఉండి వాటి నిర్మూలన కోసం కృషి చేయాలని అన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి పట్ల, అధికారుల పేరు దుర్వినియోగ పరిచే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేయడంలో ముందంజలో ఉండే ఎయిమ్స్ బీబీనగర్ జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ పేరును అప్రతిష్ట పాలు చేసే వారి పట్ల, క్రిమినల్ నేరాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉద్యోగాల పేరుతో మోసాలు, అక్రమార్కుల ఉచ్చులో చిక్కోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాంటి మోసాల పట్ల మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

---

## AIIMS Bibinagar flags job rackets in its name

P. SRINIVAS | DC
NALGONDA, AUG. 25

Dr Bipin P. Varghese, deputy director of the All India Institute of Medical Sciences (AIIMS) at Bhongir on Monday cautioned job aspirants not fall prey to cyberfraudsters misusing the name of the institution.

He said cybercriminals were circulating tinyurl links on social media platforms in the name of AIIMS Bibinagar to cheat people with fake job offers.

The AIIMS found that a fake website to offer jobs. Fraudsters were also issuing fake notifications and carrying out mobile transactions.

సాక్షి

# ఎయిమ్స్‌లో ఉద్యోగాల పేరిట మోసాలు

- అప్రమత్తంగా ఉండాలని సూచించిన డిప్యూటీ డైరెక్టర్



మాట్లాడుతున్న బీబీనగర్ ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్

**బీబీనగర్:** బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎయిమ్స్ పేరిట నకిలీ ఈమెయిల్ ఐడీలు, వెబ్‌సైట్‌లు సృష్టిస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బుల కోసం అక్రమార్కులు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎయిమ్స్‌లో రెగ్యులర్, కాంట్రాక్ట్ పద్ధతుల్లో పారదర్శకంగా నియామకాలు జరుగుతాయని.. ఏజెన్సీలు, వ్యక్తుల ద్వారా నియామకాలు జరగవని సూచించారు. మోసాలకు పాల్పడే వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.